# 2

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# అది సాధ్యమేనా?

నేడు అనేకమంది ఉపదేశకులు క్రైస్తవులు కావాలని ప్రజలకు బోధించుతూ, “తాము కోరుకునే సంఘంలో చేరిపొమ్మని” చెప్పుతారు. అంటే, మతశాఖలకు సంబంధం లేకుండా ప్రజలు క్రైస్తవులు కాగలరని వారు ఆ విధంగా అంగీకరిస్తున్నారన్న మాట. స్వతంత్రంగా మతశాఖల భావనకు సంబంధమే లేకుండ ఒక క్రైస్తవుడు, క్రైస్తవుడుగా మాత్రమే ఉండడం సాధ్యమని తేలిపోతుంది. అందువలన, అతి ప్రసిద్ధమైన ఈ యుగపు ఉపదేశం ప్రకారం – దేవుని ఆరాధింపగోరినవాడు చేయవలసిన మొదటి సంగతి – క్రైస్తవుడుగా మారడమే. గనుక దీనికి విరోధంగా వివాదించడమో లేక రుజువు చేయడమో అవసరం లేదు.

అంతేకాదు. అందరిలో ప్రచారమైన ఉపదేశం ప్రకారం – ఒక మతశాఖలోనికి ఒక వ్యక్తి ప్రవేశించక ముందు – ప్రజలు క్రైస్తవులవ్వడం మాత్రమే గాక, వారు ప్రభువైన యేసు రక్తముచే రక్షింపబడి, కొనబడి, విమోచింపబడి, దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క అమూల్యమైన రక్తంచేత సంపాదించబడి ఉంటారనే విషయం రుజువు చేయనక్కరలేదు. ఇవన్నీ అంగీకరింపబడిన వాస్తవాలే. ఒక వ్యక్తి క్రైస్తవుడయ్యాడని విశ్వసించేవరకు ఈ దేశంలో ఏ మతశాఖయు అతనిని సభ్యునిగా చేర్చుకోదు, సహవాసమియ్యదు. అతడు రక్షింపబడ్డాడనుకుంటేనే ఈ పని చేస్తుంది. ఈ విషయంలో ఆయా మతశాఖల గుంపులు దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్తూ, జాగ్రత్తగా పని చేసినట్టు చెప్పుకుంటారు. ప్రస్తుతానికి, క్రైస్తవులు ఎలా కావాలో ఆ ఉపదేశకులు ప్రజలకు చెప్పే విషయాన్ని వదలిపెట్టి, వారు మతశాఖలల్లో చేరిపోక ముందు ప్రజలందరు రక్షింపబడాలని, దేవుని పిల్లలు, క్రైస్తవులై ఉండాలని వారు అంగీకరిస్తారు గదా! ఇలా అంగీకరించే వాస్తవమే ఈ చర్చలో ప్రాముఖ్యతను వహిస్తుంది; కనీసం అది మనకు ప్రారంభాన్ని యిస్తుంది.

మతశాఖకు చెందడం అనే కళంకం ఒకనికి అంటక ముందే, అతడు క్రీస్తును గూర్చి వినాలి, క్రీస్తు వద్దకు రావాలి, ఆయన రక్తం వద్దకు కూడా రావాలి, రక్షింపబడాలి గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథంలో పేరు వ్రాయబడాలని అంగీకరించడమే చాలు. అయినా యిన్ని మతశాఖలు ఎందుకు ఉన్నాయని దేవునికి సంతోషం కలిగించేవారిని ఆశ్చర్య గొలిపితే చాలు. అప్పుడు ప్రశ్న ఏమైయుండాలంటే, ఈ రక్షింపబడిన వ్యక్తి, ఈ దేవుని బిడ్డ, ఈ క్రైస్తవుడు – సంఘానికి చెందాలంటే సంఘ సంబంధం కలిగి, క్రమంగా సంఘంతో కలవాలంటే ఒక మతశాఖలో చేరవలసియుంటుందా?

పెంతెకొస్తు దినాన శిష్యుల సంఖ్యతో మూడువేల మంది, రక్షింపబడినవారు, క్రైస్తవులు చేర్చబడ్డారన్న విషయంలో సందేహం రాదు, ఎందుకంటె, “... మరియు

ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" అని చెప్పబడింది (అపో. 2:47బి). ఆ శిష్యులందరు "ఏకముగా" ఉండినట్టును, "వారేకమనస్కులై దేవాలయంలో తప్పక కూడుకొంటున్నట్టును" ఎవరును కాదనలేరు (అపో. 2:46, 47ఎ). "సంఘం యొక్క పరిమాణంలో" వారు "పని చేస్తూ," దేవాలయంలో "దేవుని స్తుతించిన" విషయాన్ని ఎవరూ కాదనలేరు. ఆ ప్రజలలో యిద్దరు ప్రసంగీకుల చరిత్రను మనం గ్రహించినట్టయితే, ఆయన నామాన్ని ప్రకటించినందుకు పేతురు, యోహానులు ఖైదీలుగా బంధించబడినట్టు తెలుసుకుంటాం; కాని సంప్రదింపులు జరిగిన పిమ్మట, వారు "తమ స్వజనుల వద్దకు" వెళ్లేలా విడిచిపెట్టబడ్డారు (అపో. 4:23). "వారు విని, యేక మనస్సుతో దేవునికిట్లు బిగ్గరగా మొఱపెట్టిరి" (అపో. 4:24); "వారు ప్రార్థనచేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు ... దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి" (అపో. 4:31). అందువలన, ఈ ప్రజలు – ఈ రక్షింపబడిన ప్రజలు – దేవుని స్తుతించుచు, ఆయనకు ప్రార్థించుతూ దేవుని ఆరాధించడానికి స్థానిక సంఘ పరిధిలో కూడారు. అలాటి కూడికలను "సంఘ కూడికలని" పిలవడంలో మనం తప్పు చేసినవారమై యుంటామా? కాని వారు "సంఘం"గా "సమకూర్చబడ్డారని," వారు నిజంగానే "సంఘం యొక్క పరిమాణంలో" కూడుతూ ఆరాధించారంటే అబద్ధమైయుంటుందా? మనం అతి వేగంగా నిర్ణయానికి రాకుండా, దాఖలు చేయబడిన విషయాలను చూద్దాం. పరిశుద్ధాత్మ ఆ ప్రజలను "సంఘము" అని పిలిచియున్నట్టయితే, అప్పుడు మనం సంతృప్తిపడదాం.

> ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్న చూపు చూచిరని హెబ్రీయులమీద గ్రీకుభాష మాట్లాడు యూదులు సణుగసాగిరి. అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమయొద్దకు శిష్యుల సమూహమును పిలిచి – మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తముకాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము; అయితే మేము ప్రార్థనయందును వాక్య పరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి (అపో. 6:1–4).

వారు మనుష్యులను ఏర్పరచుకున్నారు, అపొస్తలులు వారిని "ఆ పనికి నియమించారు" ఈ విధంగా యెరూషలేములోని ఆ ప్రజలు తిరిగి కూడారు. ఆ కూడిన పరిమాణంలో, వారు పనిలో ఉన్నారు. ఏర్పరచుకొని ఒక ప్రత్యేకమైన పనిమీద నియమించుకునే పని – అది. ("సంఘపు పని"యని నేను అనవచ్చా?) "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" (అపో. 6:7).

యెరూషలేములో శిష్యుల సంఖ్య విస్తరిస్తుంది. ప్రార్థించుట, స్తుతించుట, ప్రసంగించుట, పాపులను రక్షణలోనికి నడుపుట వంటి – ఈ మత సంబంధమైన పరిచర్యలో నిమగ్నమైయున్న ఆ గుంపు ఎవరు? వారిని సంఘము అని పిలవడానికి మనం సిద్ధంగా ఉన్నామా? రక్షింపబడిన ప్రజలను, "సంఘం యొక్క పరిమాణంలో"

పని చేస్తూ ఆరాధించుతున్న ప్రభువు శిష్యులను మనం నిజంగా కనుగొన్నామని చెప్పవచ్చా? ప్రభువు యొక్క శిష్యులుగానే, మరియు అనుదినం రక్షింపబడిన యితరులు వారితో చేర్చబడడం జరుగుతునే ఉంది. వీరిని సంఘమని పిలవడం అన్ని విధాలా క్షేమమని మనం భావిస్తూ ఉండగా, పరిశుద్ధాత్మ వారిని అలా పిలిచినప్పుడు మనం యింకా క్షేమంగా ఉన్నట్టు కనుగొంటాం: "ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, ..." (అపో. 8:1ఎ).

నిజంగా, ఈ ప్రజలే – ప్రార్థనకు, స్తుతించడానికి, సువార్త ప్రకటించడానికి, పేదలను గమనించడానికి ఏర్పాటు చేసికొన్న మనుష్యులను – పరిశుద్ధాత్మ తానే "యెరూషలేములోని సంఘము" అని పిలిచాడు (అపో. 8:1; 11:22). తప్పక, యిది సరిపోవాలి. యెరూష లేములోని రక్షింపబడిన ప్రతి వ్యక్తి సంఘ సభ్యుడైయుండాలి. అయినా యెరూషలేములోని సంఘము మతశాఖయని చెప్ప వీలుపడదు. ఆ పట్టణంలో రక్షింపబడిన ప్రతి వ్యక్తితో కూడిన యెరూషలేములోని సంఘము, దేవుని సంఘమని ప్రతి మతశాఖయు నిజంగా ఒప్పుకొంటుంది. అందువలన, ఈ శిష్యులు, ఈ క్రైస్తవులు, రక్షింపబడిన ఈ ప్రజలు – కేవలం క్రీస్తు శిష్యులుగాను, క్రైస్తవులుగాను – మతశాఖను గూర్చి ఎన్నడూ వినకుండ జీవించారు, మరణించారు.

నిజంగా, పవిత్రమైనదియు సరళమైనదియునైన మతశాఖల విభజన లేని క్రైస్తవ్యాన్ని మనం కనుగొన్నాం. దానితో లోకమంతా పవిత్రమైన క్రైస్తవ్యాన్ని గుర్తిస్తుంది. దానితో కూడ, ఏకాత్మయు ఏక హృదయంగల దేవుని ప్రజలను మనం కనుగొన్నాం. వారి మధ్య విభజనలు లేవు. వారు ఏక మనస్సుతోను ఏక తాత్పర్యంతోను సన్నద్ధులై ఉండేవారిలా మనం చూచాం (1 కొరింథీ. 1:10). విశ్వాసులందరు ఏకమైయుండాలనేది మన రక్షకుని పరిశుద్ధమైన ప్రార్థనయై ఉంది (యోహాను 17:20, 21). ఇక్కడ అది నిజంగా బదులివ్వబడింది. మతశాఖల యొక్క విధానం ఎప్పుడు అంతరించిపోతుందో, మన యజమానుని యొక్క ప్రార్థన ఎలా సఫలమౌతుందో?